ఘనంగా గణతంత్ర దినోత్సవం



కళ్యాణదుర్గం: వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య, నాయకులు



రాయదుర్గం: జాతీయ జెండాకు వందనం చేస్తున్న సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి



వజ్రకరూరు మండలం కొనకొండ్లలో విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. వక్తలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వాతంత్ర్య సమరయోధుల అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అలాగే దేశ నాయకుల చిత్రపటాలు, వేషధారణలతో విద్యార్థులు ర్యాలీలు చేపట్టారు.

- రెపరెపలాడిన మువ్వన్నెల జెండా
- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

కళ్యాణదుర్గం/రూరల్: పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య మువ్వన్నెల జెండా ఆవిష్కరించి గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, మున్సిపాల్ చైర్మన్ రాజ్ కుమార్, వైస్ చెర్మెన్ జయం ఫణీ, మార్కెట్ యార్డ్ చైర్మెన్ తిమ్మరాజమ్మ, ఎంపీపీ మారుతమ్మా, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు. ఆర్డీఓ కార్యలయంలో రాణి సుస్మిత, డీఎస్పీ శ్రీనివాసులు, కోర్టులో జడ్జి సుభాహన్, జెండా వందనం చేశారు. అలాగే ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి ఎంపీపీ మారుతమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

కుందుర్పి: స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో పేరెంట్స్ కమిటీ చైర్మన్ వరలక్ష్మి, ఎంపీడీఓ లక్ష్మీనరసింహ, జెడ్పీటీసీ రాధాస్వామి, ఎంపీపీ కమలమ్మ, వైస్ ఎంపీపీ భీమిరెడ్డి, ఎంఈఓలు ఓబుళపతి, తిప్పేస్వామి, మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, మాజీ జెడ్పీటీసీ రాజగోపాల్ ,సర్పంచ్ మారుతేశ్వరీ,ఎంపీటీసీ గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

కంబదూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, ఎంపీపీ తిమ్మరాజమ్మ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నయాజ్ అహ్మద్, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పద్మవతమ్మ జాతీయ జెండా ఆవిష్కరించారు. ములకనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ తిమ్మరాజమ్మ విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు.



కంబదూరు: విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ తిమ్మరాజమ్మ



రాయదుర్గం: మున్సిపల్ కార్యాలయంలో మాట్లాడుతున్న విప్ కాపు, ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు

బ్రహ్మసముద్రం: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వాణీశ్రీ , మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి, సొసైటీ కార్యాలయంలో సింగిల్ విండో అధ్యక్షుడు రామాంజనేయులు , పోలీస్ స్టేషన్ లో ఎస్‌ఐ పరుశు రాముడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

శెట్టూరు: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లక్ష్మీదేవి, తహసీల్దార్ కార్యాయలంలో ఫణికుమార్, సొసైటీ కార్యాలయంలో అధ్యక్షుడు ఎర్రిస్వామి, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ రాంభూపాల్, ఆసుపత్రిలో డా, వేణుకార్తీకేయ, జాతీయ జెండా ఎగరవేశారు. ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రఘురామరావు, డిప్యూటీ తహసీల్దార్ ఫణికుమార్, ఎంఈఓ శ్రీధర్ నాయకులు హరినాథరెడ్డి, బొమ్మజ్జి రమేష్, అబ్దుల్ రజాక్, వీరాంజినేయులు, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీధర్‌మూర్తి, ఎంపీడీఓ, మేజర్ పంచాయతీ కార్యాలయాల్లో అమృతరాజ్, గౌస్‌సాహెబ్, అర్బన్ సీఐ కార్యాలయంలో సీఐ తిమ్మయ్య తదితరులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామిలు పిల్లలకు పుస్తకాలు, నోటు పుస్తకాలు, స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే వైఎస్సాఆర్‌సీపీ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. జాతీయ పతాకాన్ని పార్టీ మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి, పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, జెడ్పీ మాజీ సభ్యుడు తిప్పయ్య, ఉపసర్పంచ్, వన్నప్ప, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గోవిందు తదితరులు పాల్గొన్నారు.

కూడేరు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ నారాయణ రెడ్డి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శేషారెడ్డి, పోలీసు స్టేషన్‌లో ఎస్‌ఐ సత్యనారాయణ, ఎమ్మార్సీలో ఎంఈఓ చంద్రశేఖర్ ఇతర కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జెండావిష్కరణ చేశారు.

బెళుగుప్ప: సహకార సంఘ కార్యాలయం, గ్రామ సచివాలయంలో సర్పంచ్ సాలిబాయి, వైఎస్సార్‌సీపీ మండల జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాస్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు కరుణాకర్‌లతో కలసి సహకార సంఘ అధ్యక్షుడు శివలింగప్ప జాతీయ జెండా ఎగురవేసారు. తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ సురేఖ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రామచంద్ర, ఎమ్మార్సీలో ఎంఈఓలు మల్లారెడ్డి, హరికృష్ణ,పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ శివ, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏఓ పృథ్విసాగర్ జెండా వందనం చేశారు.

వజ్రకరూరు: వజ్రకరూరు, ఛాబాలలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవంలో సర్పంచులు మోనాలిసా, జగదీష్, ఉపసర్పంచు మధుసూధన్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి శ్రీధర్‌రావు పాల్గొన్నారు. ఛాబాలలో వార్డుసభ్యుడు ముల్లాలాలుసాబ్ ఆధ్వర్యంలో పారిశుధ్య, వాటర్‌సప్లై కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు.

విడపనకల్లు: మండలంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవంలో ఎంపీపీ కరణం పుష్పావతి జెడ్పీటీసీ హనుమంతు, ఎంపీడీఓ శ్రీనివాసులు, తహసీల్దారు ఈరమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకుడు భీంరెడ్డి,ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు సుంకన్న, సర్పంచులు మోదుపల్లి రామాంజినేయులు, కురబ దేవరాజు తదితరులు పాల్గొన్నారు. మోడల్ స్కూల్లో విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేశారు.



రాయదుర్గం కోర్టు ఆవరణలో జాతీయ జెండా ఎగురవేస్తున్న జడ్జి రమ్య



గుమ్మఘట్ట మండలం నేత్రపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల విన్యాసాలు



ఉరవకొండ: వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న దృశ్యం

విద్యార్థుల భవిష్యత్‌కు బంగారుబాట

వజ్రకరూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తున్నట్లు ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి అన్నారు. శుక్ర వారం మండలంలోని కొనకొండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వేణుగోపాల్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ రామాంజనేయులు, సర్పంచు ఇందిరమ్మ, ఎంపీటీసీలు పాపన్న, మునయ్య, ముద్దయ్య, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి కాకర్ల నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ రామచంద్ర, నాయకులు గురు, లాలెప్ప, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగంతోనే ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టం

రాయదుర్గం: రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పటి నుంచే దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడిందని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, ఏపీఐఐసీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్ర వారం చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు శ్రీనివాస్‌యాదవ్, వలీబాషా, పట్టణ కన్వీనర్ అరవ శివప్ప, నాయకుడు పొరాళ్ల శివా, కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జులు, పార్టీ ముఖ్యనాయకులతో కలసి మున్సిపల్ మేనేజర్ ప్రసాద్‌తో కలసి వారు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. అలాగే పార్టీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి నివాసం వద్ద గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో పట్టణం, ఐదు మండలాలకు చెందిన వివిధ విభాగాల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాయదుర్గంటౌన్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వీరేష్ , బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ జ్ఞానేశ్వర్ జెండా ఎగురవేశారు. విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓలు నాగమణి, వెంకటరమేష్ జెండా ఎగురవేసి వేడుక జరుపుకున్నారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయ సేవా అధికార సంస్థ చైర్‌పర్సన్, జడ్జి రమ్య ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో బార్ అసోయేషన్ సభ్యులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్: ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ కొండయ్య ఆధ్వర్యంలో జరిగిన గణతంత్రదినోత్సవంలో ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి , ఎంపీపీ విద్యావతి జెండా వందనం గావించారు. తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటి తహసీల్దార్ సురేష్ బాబు, ఆర్‌టీఓ కార్యాలయంలో ఎంవీఐ విశ్వనాథ్‌రెడ్డి జెండా ఆవిష్కరించారు

బొమ్మనహాళ్: మండలంలో నిర్వహించిన వేడుకల్లో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీపీ పద్మ, ఎంపీడీఓ షకీలాబేగం, మండల మాజీ కన్వీనర్ ఈశ్వరరెడ్డి, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, కోటేశ్వరరెడ్డి, పరమేశ్వర తదితరులు పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భవాని, జెడ్పీటీసీ పీఎస్ మహేష్, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ బ్రహ్మయ్య మూడు రంగుల జెండా ఎగురవేశారు.

కణేకల్లు: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రజాక్‌వలి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాసులు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎంపీపీ సంధ్య, జెడ్పీ సభ్యురాలు డి.పద్మావతి, మాజీ సభ్యులు పాటిల్ నాగిరెడ్డి, ఈఓఆర్‌డీ గూడెన్నలు పాల్గొన్నారు. పోలీసుస్టేషన్‌లో ఎస్‌ఐ శ్రీనివాసులు, సెబ్‌పోలీసుస్టేషన్‌లో సీఐ గోపీక్రిష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

క్లుప్తంగా

ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల శ్రమదానం



కరిగానిపల్లి రోడ్డుకు మట్టి వేస్తున్న విద్యార్థులు

కుందుర్పి: జాతీయ సేవా పథకం(ఎన్‌ఎస్‌ఎస్) ప్రోగ్రాంలో భాగంగా శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మండలంలోని కరిగానిపల్లి–కుందుర్పి రోడ్డుకు మట్టి వేసి శ్రమదానం చేశారు. గ్రామంలో ఏడు రోజుల పాటు రోడ్లకు మట్టివేయడం, బాల్య వివాహాల నియంత్రణపై అవగాహన, మూఢ నమ్మకాలు, మొక్కలు నాటడం తదితర కార్యక్రమాలు చేపట్టనున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి ఉమామహేశ్వర్, అధ్యాపకుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ల నియామకం



షేక్ మాలిక్

రాయదుర్గంటౌన్: రాయదుర్గం మున్సిపల్ కమిషనర్‌గా మొహమ్మద్ షేక్ మాలిక్‌ను నియమించారు. ఈయన కర్నూల్ కార్పొరేషన్‌లో సెక్రటరీగా పనిచేస్తూ ఇక్కడికి బదిలీ అయ్యారు. ప్రస్తుతం రాయదుర్గం మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న దివాకర్ రెడ్డి చిత్తూరు జిల్లా నగిరికి బదిలీ అయ్యారు.

కళ్యాణదుర్గం రూరల్: కళ్యాణదుర్గం మున్సిపల్ కమిషనర్‌గా బీవీ నరసారెడ్డి ని ప్రభుత్వం నియమించింది. కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా పనిచేస్తున్న ఇతన్ని కళ్యాణదుర్గం మున్సిపల్ కమిషనర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

ఎస్‌ఐ సునీత బదిలీ

గుమ్మఘట్ట: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐగా విధులు నిర్వర్తిస్తున్న సునీత పదోన్నతిపై అన్నమయ్య జిల్లాకు బదిలీ అయ్యారు. ఇక్కడికి ఎవ్వరిని బదిలీ చేయకపోవడంతో ఆ పోస్టు ఖాళీగా ఉంది.

వైఎస్సార్ బీమా పంపిణీ



బాధితురాలికి నగదు అందజేస్తున్న దృశ్యం

గుమ్మఘట్ట: మండలంలోని కలుగోడు గ్రామంలో బాధితురాలు లక్ష్మికి వైఎస్సార్ బీమా పథకం కింద రూ.5 లక్షల నగదును సర్పంచ్ కవిత శుక్రవారం అందించారు. మృతుడు కక్కుల వెంకటేసులు శబరిమలై అయ్యప్ప స్వామి దర్శనార్థం గత ఏడాది డిసెంబర్ 9న కర్ణాటకలోని టుంకూరు సమీపంలో కాలినడకన వెళుతుండగా వెనుక వైపు నుంచి కారు ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి కుటుంబసభ్యులకు వైఎస్సార్‌బీమా నగదు అందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్వేతపద్మిని, జెడ్పీ మాజీ సభ్యులు వన్నప్ప, హనుమంతరెడ్డి, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ మల్లికార్జున, ఆంజనేయులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పీఏబీఆర్‌లోకి చేప పిల్లలు

కూడేరు: మండలంలోని పెన్నహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్(పీఏబీఆర్ డ్యాం)లోకి శుక్రవారం ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద 5.40 లక్షల చేప పిల్లలను వదిలారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బెస్త కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రమణ, ఎంపీపీ నారాయణ రెడ్డి, కొర్రకోడు సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్‌లు విచ్చేసి చేప పిల్లలను డ్యాంలోకి వదిలారు. సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్, ఎంపీపీ నారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, మత్స్యశాఖ అభివృద్ధి అధికారి పెద్ద బాబు నాయక్, కొర్రకోడు మత్స్య సహకార సంఘం అధ్యక్షులు ఓబులేసు, ఉపాధ్యక్షులు ఎర్రిస్వామి , కార్యదర్శులు పాల్గొన్నారు.

బీసీ కమిషన్ సభ్యుడికి సన్మానం



శేషాచలపతి నాయుడిని సన్మానించిన దృశ్యం

కూడేరు: రాష్ట్ర ప్రభుత్వ బీసీ కమిషన్ సభ్యుడిగా ఎంపికైన మదనపల్లి పాలేకరి శేషాచలపతి నాయుడును శుక్రవారం కూడేరులో పాలేకరి జిల్లా సంఘం నేతలు సన్మానించారు. బీసీ కమిషన్‌లో పాలేకరులకు స్థానం కల్పించినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పాలేకరులకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పిస్తున్న సీఎం జగన్‌కు ఎప్పటికీ అండగా నిలుస్తామని కమిషన్ సభ్యుడు శేషాచలపతి అన్నారు. పాలేకరి సంఘం జిల్లా డైరెక్టర్ పరంధామ, ఉపాధ్యక్షుడు బండారు శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ మండల ప్రచార కార్యదర్శి శ్రీనివాసులునాయుడు, ప్రభాకర్ నాయుడు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే అభివృద్ధి, సంక్షేమం



మాట్లాడుతున్న ఎంపీ తలారి రంగయ్య

బ్రహ్మసముద్రం: వైఎస్సార్‌సీపీతోనే అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని అనంతపురం ఎంపీ, కళ్యాణదుర్గం నియోజకవర్గమన్వయ కర్త తలారి రంగయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని చేలిమేపల్లి, వేపులపర్తి, గుండిగానిపల్లి , పోలేపల్లి, పడమటి కోడిపల్లి, ఎరడికెర, బ్రహ్మసముద్రం, పాలవెంకటాపురం, సంతే కొండాపురం గ్రామ పంచాయతీల్లో యాయన పర్యటించారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీతోనే అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి సాధ్యమన్నారు. కులమతాలు, పార్టీలు లేకుండా అర్హత కలిగిన ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల ద్వారా లంచాలు లేనిదే పథకాలు అందేవి కావని గుర్తు చేశారు. అన్ని వర్గాలకూ సముచిన స్థానం కల్పించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి , జెడ్పీటీసీ ప్రభావతి , ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి, ఏడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ రామాంజనేయులు, మండల కన్వీనర్ బసవరాజు, వీరశైవ లింగాయత్ రాష్ట్ర డైరెక్టర్ ప్రసాద్‌రెడ్డి, తాలూకా కురుబ సంఘం అధ్యక్షుడు దొణస్వామి, మండల రైతు సంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి , ఎంపీటీసీలు బూసప్ప, నగేష్, నరసింహ సర్పంచ్‌లు రంగప్ప , సుజాతమ్మ, శెట్టిగారి మంజునాథ, మమత, అంజినమ్మ, నాయకులు గంగాధరప్ప, అశోక్‌రెడ్డి, రేవన్న, చెలిమేపల్లి ఆంజనేయ పాల్గొన్నారు.

నేడు ఎంపీ పర్యటన

శెట్టూరు: మండలంలోని ఐదుకల్లు, యాటకల్లు, చిన్నంపల్లి, బచ్చేహళ్లి, కైరేవు, చెర్లోపల్లి, లక్ష్మంపల్లి, మాకొడికి గ్రామాల్లో శనివారం కళ్యాణదుర్గం సమన్వయకర్త, ఎంపీ తలారి రంగయ్య పర్యటించనున్నట్లు ఎంపీపీ లక్ష్మీదేవి, జెడ్పీటీసీ మంజునాథ, కన్వీనర్ శివన్నయాదవ్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించనున్నారు.

థ్యాంక్యూ సీఎం జగన్ సార్...



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, రైతులు, మహిళలు

ఉరవకొండ: నియోజకవర్గానికి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రూ.210 కోట్లు కేటాయించడంతో రైతులు, మహిళలు, వైఎస్సార్‌సీపీ నేతలు శుక్రవారం సంబరాలు చేసుకున్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయ ఆవరణలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎంపీపీ నరసింహులు, వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి, మండల సమన్వయకర్త ఓబన్న, పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, కురుబ, ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు గోవిందు, వెంకటేష్, పెన్నహోబిలం ఆలయ మాజీ చైర్మన్ అశోక్ మాట్లాడుతూ గత మంగళవారం ఉరవకొండలో నిర్వహించిన వైఎస్సాఆర్ ఆసరా సభలో మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి కోరిన వెంటనే నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి పనులకు రూ.210 కోట్లు మంజూరు చేస్తున్నట్లు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారన్నారు. బెళుగుప్ప మండలం జీడిపల్లి పునర్నిర్మాణ పనులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద రూ.88 కోట్లుతో ఆదుకుంటామన్నారన్నారు. హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా 75 వేల ఎకరాలకు సాగునీరు అందించే డిస్ట్రిబ్యూటరీ పనులకు రూ.65 కోట్లు, పెన్నహోబిలంలో బీసీ బాలుర రెసిడెన్షియల్ స్కూలు నిర్మాణానికి రూ.33 కోట్లు కేటాయించారన్నారు.అలాగే ఉరవకొండ, గుంతకల్లు నియోజకవర్గంలోని 12 మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల నిర్మాణానికి ఆమోదం తెలిపారన్నారు. హంద్రీనీవా నుంచి షేక్షానుపల్లి, లత్తవరంతండా గ్రామాల చెరువులకు నీరు తరలించే భూములు కోల్పోయిన రైతులకు పరిహారం మంజూరు చేస్తామని సీఎం ప్రకటించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, రైతులు, మహిళలలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చంద్రబాబు సభకు టీడీపీ నాయకుల పాట్లు

ఉరవకొండ: రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ నిర్వహిస్తున్న రా కదలిరా బహిరంగ సభల్లో భాగంగా శనివారం ఉరవకొండలోని అనంతపురం బైపాస్ వద్ద బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ సభకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరుకానున్నారు. సభకు జనసమీకరణ చేయకపోతే పార్టీ పట్ల ప్రజల్లో ఉన్న తీవ్ర వ్యతిరేకత బహిర్గతం అవుతుందని టీడీపీ నేతలు ఆందోళన చెందుతున్నారు. దీంతో గత రెండు రోజులుగా ఉరవకొండ పట్టణంతో పాటు అన్నీ మండలాల్లో టీంలుగా విడిపోయిన నాయకులు జన సమీకరణ చేయడానికి అవస్థలు పడుతున్నారు. చంద్రబాబు సభకు వచ్చే వారికి రూ.500 నగదుతో పాటు మందు, బిర్యానీ పొట్లాలు అందిస్తామని ఇంటింటికీ వెళ్లి ప్రజలను మభ్యపెడుతున్నారు. ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఇప్పటికే సభ కోసం లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టినా సరే జన సమీకరణ చేయాలని నిర్ణయించుకోవడంతో పార్టీ శ్రేణులకు ఇది పెద్ద పరీక్షగా మారింది. చంద్రబాబు సభకు రావడానికి ప్రజలు అనాసక్తి చూపుతుండటంతో ఏం చేయాలో తెలియక తెలుగు తమ్ముళ్లు అయోమయ పరిస్థితిలో ఉన్నారు. ప్రధానంగా గత మంగళవారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభ ఉరవకొండలో విజయవంతమవడంతో టీడీపీ నేతల్లో వణుకు మొదలైంది.

వైఎస్సార్‌సీపీలో చేరిన ముస్లిం యువత



పార్టీలో చేరిన యువతతో మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం: నియోజకవర్గం లోని కణేకల్లులో టీడీపీకి బిగ్‌షాక్ తగిలింది. ఆ పార్టీ నాయకుల వ్యవహార శైలి నచ్చక, సీఎం వైఎస్ జగన్ చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ముస్లిం మైనార్టీకి చెందిన యూత్ నాయకులు సల్మాన్, సమీర్, తాహీర్, గౌస్, ఆరిఫ్, ఖలీద్, సాధిక్, షకీర్, గౌస్ వారి అనుచరులతో కలసి శుక్రవారం ఏపీఐఐసీ చైర్మన్, నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. మెట్టు మాట్లాడుతూ మంచిచేసే ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో కణేకల్లు పట్టణ కన్వీనర్ కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తోడేళ్ల గుంపుతో పోరాటానికి సిద్ధంగా ఉండండి

కణేకల్లు: జగనన్నను మళ్లీ సీఎంగా చేసుకొనేందుకు తోడేళ్ల గుంపుతో పోరాటానికి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాని రాయదుర్గం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి అన్నారు. కణేకల్లులో శుక్రవారం ఆయన కార్యకర్తలతో ముచ్చటించారు. రాబోవు ఎన్నికలు పేదలకు–పెత్తందారులకు మధ్య జరుగనున్నాయని ఈ ఎన్నికల్లో టీడీపీతో ప్రత్యక్షంగా, పరోక్షంగా జతకట్టిన అన్నీ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి, కణేకల్లు పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ టీ కేశవరెడ్డి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు మారెంపల్లి మారెన్న తదితరులు పాల్గొన్నారు.

మన ఆరోగ్యం .. మన చేతుల్లోనే..

రాయదుర్గం: మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందనే విషయం ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలని ఏపీఐఐసీ చైర్మన్, నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి అన్నారు. కార్మికుల ఆరోగ్య భద్రత దృష్ట్యా మెప్మా ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన హ్యాండ్‌వాష్ స్టేషన్‌ను స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్పా, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, వైస్ చైర్మన్ వలీబాషా, పట్టణ కన్వీనర్ అరవ శివప్ప, నాయకుడు పొరాళ్ల శివ, మెప్మా కో–ఆర్డినేటర్ నారాయణరెడ్డితో కలసి ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గౌని లావణ్య, పొరాళ్ల గోవిందరాజులు, శారద, లక్ష్మి, పద్మజ, అజయ్, ఐనాపురం మంజు, బషీర్, కో–ఆప్షన్ సభ్యుడు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మహిళా సంక్షేమమే లక్ష్యం

కళ్యాణదుర్గం రూరల్: మహిళల సంక్షేమమే ఆర్డీటీ లక్ష్యమని ఆ సంస్థ మహిళా అభివృద్ధి డైరెక్టర్ విశాలాఫెర్రర్ అన్నారు. అన్నా ఫెర్రర్ కోఆపరేటివ్ బ్యాంక్ ద్వారా 76 మంది మహిళలకు రూ.15.75.000 విలువ చేసే చెక్కులను అందజేశారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

రాయదుర్గం రూరల్: మండలంలోని మెచ్చిరిలో బళ్లారి క్రిష్టారెడ్డి కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.2 లక్షల చెక్కును ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ విద్యావతి, ఎంపీడీఓ కొండయ్యతో కలసి ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి శుక్రవారం బాధితుడి భార్య లక్ష్మికి పంపిణీ చేశారు. వైస్ చెర్మన్ శ్రీనివాసయాదవ్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

సహకార సంఘం ద్వారా కందుల కొనుగోలు

బెళుగుప్ప: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతుల నుంచి కందులను కొనుగోలు చేపట్టామని బెళుగుప్ప సహకార సంఘ అధ్యక్షుడు శివలింగప్ప అన్నారు. శుక్రవారం బెళుగుప్ప సహకార సంఘం పరిధిలో నాఫెడ్ ఆధ్వర్యంలో క్వింటాల్ రూ.9370.35తో రైతులు పండించిన కందులను కల్లాల వద్దకే వెళ్లి కొనుగోలు చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకూ 300 క్వింటాళ్ల కందులను కొనుగోలు చేశామని సీఈఓ పాండురంగ తెలిపారు.

ఏడుగురిపై కేసు నమోదు

ఉరవకొండ: స్థానిక డ్రైవర్స్ కాలనీలో జరిగిన ఘర్షణ కేసుకు సంబంధించి ఇరువర్గాలకు చెందిన ఏడుగురిపై కేసు నమోదు చేసినట్లు అర్బన్ సీఐ తిమ్మయ్య తెలిపారు. శుక్రవారం రాత్రి ఉరవకొండ అర్బన్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడారు. పాత కక్షల నేపథ్యంలో ఎంసీ మారెన్న, అతని కొడుకు శ్రీనివాసులుపై మొండి శ్రీకాంత్ కుటుంబ సభ్యులు దాడి చేశారన్నారు.

కొండల్లో భారీ పేలుళ్లు!

బొమ్మనహాళ్: మండలంలోని నేమకల్లు కొండల్లో క్వారీ యాజమాన్యులు భారీ ఎత్తున కంకర కోసం పేలుళ్లు నిర్వహించడంతో గృహాలకు చీలికలు వస్తున్నాయని, తాగునీటి బోర్లు పూడిపోతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకొని అక్రమ పేలుళ్లు ఆపాలని గ్రామస్తులు కోరారు.